


# ఆకలి

**మూలవాక్యము :- కీర్తనలు 34:10**

సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును, యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు.

**మత్తయి 4:2-4** : నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమనెను.

అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను.

**1.శరీరానుసారమైన ఆకలి:**

**లూకా 15:17** :- అయితే బుద్ధి వచ్చినప్పుడు వాడు నా తండ్రియొద్ద ఎంతో మంది కూలివాండ్రకు అన్నము సమృద్ధిగా ఉన్నది, నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను.

**2.రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొనెను:**

**లూకా 16:21** :- అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొనగోరెను; అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను.

**3.అతడు మిక్కిలి ఆకలి గొనెను:**

**అపొ.కా 10:10-15** :- అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయగోరెను; ఇంటివారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశుడై...

**4.ఆకలి గొనినవారు ఆకలితీర తిందురు:**

**1సమూ 2:5** :- తృప్తిగా భుజించినవారు అన్నము కావలెనని కూలికి పోవుదురు ఆకలిగొనినవారు ఆకలితీర తిందురు. గొడ్రాలు ఏడుగురు పిల్లలను కనును అనేకమైన పిల్లలను కనినది కృశించిపోవును.

**5.అరణ్యమందు జనులు అలసినవారై ఆకలిగొనుట:**

**11సమూ 17:28** :- అరణ్యమందు జనులు అలసినవారై ఆకలిగొని దప్పిగొనియుందురని తలంచి, పరుపులు పాత్రలు కుండలు గోధుమలు యవలు పిండి వేచిన గోధుమలు కాయధాన్యములు చిక్కుడు కాయలు పేలాలు...

**6.ఆకలి తీర్చుటకు ఆకాశమునుండి ఆహారము వచ్చుట:**

**నెహెమ్యా 9:15** :- వారి ఆకలి తీర్చుటకు ఆకాశమునుండి ఆహారమును వారి దాహము తీర్చుటకు బండలోనుండి ఉదకమును తెప్పించితివి. వారికి ప్రమాణముచేసిన దేశమును స్వాధీనపరచుకొనవలెనని వారి కాజ్ఞాపించితివి.

**7.ఆకలి దప్పులచేత ప్రాణము సొమ్మసిల్లుట**

**కీర్తనలు 107:5** :- ఆకలి దప్పులచేత వారి ప్రాణము వారిలో సొమ్మసిల్లెను.

**8.దొంగ ఆకలిగొనుట**

**సామె 6:30** :- దొంగ ఆకలిగొని ప్రాణరక్షణ కొరకు దొంగిలినయెడల యెవరును వాని తిరస్కరింపరు గదా.।

ఆత్మానుసారమైన ఆహారం

**1.యెహోవా కరుణించువారికి ఆకలియైనను, దప్పియైనను కలుగదు**

**యెషయా 49:10** :- వారియందు కరుణించువాడు వారిని తోడుకొని పోవుచు నీటిబుగ్గలయొద్ద వారిని నడిపించును.కాబట్టి వారికి ఆకలియైనను దప్పియైనను కలుగదు. ఎండమావులైనను ఎండయైనను వారికి తగులదు.

**2.ఆయన శరీరమైయున్న దేవుని వాక్యము భుజించినవాడు ఎన్నడు ఆకలిగొనడు**

**యోహాను 6:35** :- అందుకు యేసు వారితో ఇట్లనెను జీవాహారము నేనే; నాయొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు.

**3.దీనులు భోజనము చేసి తృప్తిపొందెదరు**

**కీర్తన 22:26** :- దీనులు భోజనము చేసి తృప్తిపొందెదరు. యెహోవాను వెదకువారు ఆయనను స్తుతించెదరు. మీ హృదయములు తెప్పరిల్లి నిత్యము బ్రతుకును.

**4.లూకా 6:21** :- ఆకలిగొనుచున్న మీరు ధన్యులు; మీరు తృప్తిపరచబడుదురు.

జుంటెతేనే ధారలకన్నా మధురమైన దేవుని వాక్యం ఇచ్చే సంతృప్తి ఆనందం ఈ లోకంలో మరి ఏది కూడా ఇవ్వలేదు.

**5.పరలోకం నుండి దిగివచ్చిన ఆహారం**

**యోహాను 6:58** :- ఇదే పరలోకమునుండి దిగివచ్చిన ఆహారము; పితరులు మన్నాను తినియు చనిపోయినట్టు కాదు; ఈ ఆహారము తినువాడు ఎల్లప్పుడును జీవించునని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను.

యేసును భుజించినవాడు ఎన్నడు చనిపోడు అనగా ఆయన శరీరమైయున్న దేవుని వాక్యమును భుజించినవాడు నిత్యజీవంలో ప్రవేశించగలడు.

**ఆయన శరీరాన్ని భుజించు విధానం**

**1.విశ్వాసం అను చేతితో తినాలి**

**యోహాను 6:48** :- విశ్వసించువాడే నిత్యజీవము గలవాడు . జీవాహారము నేనే.

**2.అనుదినం ఆయన శరీరాన్ని తినాలి**

**మత్తయి 6:11** :- మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.

**3.ఆయన శరీరాన్ని అనేకుల కొరకు నీళ్ళమీద వేయాలి**

**ప్రసంగి 11:1** :- నీ ఆహారమును నీళ్ళమీద వేయుము, చాలా దినములైన తరువాత అది నీకు కనబడును.

**హెచ్చరిక :**

ఈ దినాలలో అనేకులు తమ ఆత్మీయ ఆకలి తీర్చుకొనుటకు అనేక చోట్ల వెదుకుచు ఆహారం కాని దానికొరకు శాశ్వతమైన తృప్తి నివ్వలేని దానికోసం అస్తమానం తమ డబ్బును, శ్రమను ఖర్చుపెడుతున్నారు. (యెషయా 55:2) అనే వాక్యంలో చెప్పిన రీతిగా,

ఈ లోకం, దాని సుఖభోగాలు, పనులు, మతాలు మనిషిలో అసంతృప్తిని , శూన్యాన్ని మిగులుస్తాయి. సంపూర్ణంగా తృప్తినిచ్చేదాన్ని మనం అనుభవించాలని దేవుడు కోరుతున్నాడు. క్రీస్తు శుభవార్త మంచి పదార్థాల విందులాంటిది. అన్నిటిలోకి ఎంతో భాగ్యవంతమైనది.